


# కరపత్రం

SINCE 2014

బుధవారం ఆగస్ట్ 6 2025 | సంపుటి :0 | సంచిక :292 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

### తిరుమలలో చిరుత కలకలం



తిరుమల: తిరుమలలోని ఈస్ట్ బాలాజీ నగర్ సమీపంలో బాల గంగమ్మ ఆలయంలో సోమవారం రాత్రి చిరుత సంచారం కనిపించింది. ఆలయ సమీపంలో ఉన్న పిల్లి మీద దాడి చేసేందుకు చిరుత అక్కడికి వచ్చింది. ఈ దృశ్యాలన్నీ ఆలయం వద్ద ఉన్న సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి భద్రతా చర్యలు చేపట్టారు.

## వాణిజ్య భాగస్వాముల ఎంపిక మా హక్కు:

## ట్రంప్‌కు రష్యా స్ట్రాంగ్ కౌంటర్



పాశ్చాత్య దేశాల ఆంక్షలు ఎదుర్కొంటున్న రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని భారత్‌పై అమెరికా ఒత్తిడి తెస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే భారత్‌పై సుంకాలను పెంచుతామని బెదిరించినందుకు ట్రంప్‌పై రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ తీవ్ర స్థాయిలో మండిపడింది. భారతదేశంపై అమెరికా అక్రమ వాణిజ్య ఒత్తిడిని కలిగిస్తోందని విమర్శించింది. సార్వభౌమ దేశాలకు తమ వాణిజ్య భాగస్వాములను సొంతంగా ఎంచుకునే హక్కు ఉంటుందని అగ్రరాజ్యానికి స్పష్టం చేసింది. భారత్‌పై ట్రంప్ చేస్తున్న బెదిరింపులు అసమర్థమైనవని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ విమర్శించారు. "ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపుపై నిర్ణయం తీసుకోకపోవడంతో మాతో వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవాలని అగ్రరాజ్యం ఇతర దేశాలను బెదిరించడం మేం గమనిస్తూనే ఉన్నాం. అటువంటి బెదిరింపులను చట్టబద్ధమైనవిగా పరిగణించం. పేజి 2లో ▶

# ధరాలీలో జల ప్రళయం..

# రంగంలోకి ఇండియన్ ఆర్మీ



ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో మంగళవారం మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. పర్వత సానువుల్లో ఉన్న ధరాలీ గ్రామంపై ఒక్కసారిగా జల ప్రవాహం విరుచుకుపడటంతో ఊరంతా అతలాకుతలమైంది. హెూటళ్లు, నివాస భవనాలు కొట్టుకుపోయాయి. ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ.. ఆ సంఖ్య భారీగా పెరిగే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఘటన తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఇండియన్ ఆర్మీ రంగంలోకి దిగింది. 150 మంది సైనికులను ఘటనాస్థలానికి పంపినట్లు ఆర్మీ తన అధికారిక 'ఎక్స్'లో పేర్కొంది. హర్షిల్‌లోని ఆర్మీ క్యాంప్‌నకు దాదాపు 4 కి.మీ దూరంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలిపింది.

### సుందర ధరాలీలో బురద వరద విలయం..!

సమాచారం తెలుసుకున్న 10 నిమిషాల వ్యవధిలోనే సైన్యం అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు ఎక్స్‌లో పేర్కొంది. ప్రస్తుతం ఆపరేషన్ కొనసాగుతోందని.. ఇప్పటి వరకు 20 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్లు తెలిపింది. వారందర్నీ హర్షిల్‌లోని ఆర్మీ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపింది. మరోవైపు స్థానిక పోలీసులు, ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. గ్రామం మొత్తం బురద నీటితో నిండిపోవడంతో సహాయక చర్యలకు తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. మీటర్ల మేర పేరుకుపోయిన బురదను తొలగించి.. బాధితులను బయటకు తీసుకురావడం కత్తిమీద సాములా మారింది. మరోవైపు ఆకస్మిక వరదలకు గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో కురిసిన కుంభవృష్టి కారణంగానే ఒక్కసారిగా వరద ప్రవాహం ముంచుకొచ్చినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చారు.

### దాదాపు 10 మంది సైనికులు గల్లంతు


ధరాలీలో సంభవించిన మెరుపు వరదల్లో దాదాపు 10 మంది సైనికులు గల్లంతైనట్లు తెలుస్తోంది. ఆర్మీ బేస్ క్యాంప్ ఉన్న హర్షిల్ దిగువ ప్రాంతంలో వీరంతా వరదలో కొట్టుకుపోయినట్లు సమాచారం. ఓ వైపు తమ బృంద సభ్యుల ఆచూకీ దొరకనప్పటికీ.. సైన్యం మాత్రం అకుంఠిత దీక్షతో సహాయ చర్యలు కొనసాగిస్తోంది.

## సుందర ధరాలీలో బురద వరద విలయం..!



ఉత్తరాఖండ్‌లోని ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా ఉండే ధరాలీగ్రామం మెరుపు వరదలకు పూర్తిగా కొట్టుకుపోయింది. సముద్రం మీద పడిందా అన్న స్థాయిలో మేఘం వర్షించింది. దీంతో నీరు, అక్కడున్న మట్టి కలిసి భారీ ఎత్తున బురద వరద ధరాలిని కప్పేసింది. దీంతో ఇప్పుడు ఆ ప్రదేశం మరు భూమిని తలపిస్తోంది. పేజి 2లో ▶

### కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతో భారత రాష్ట్ర సమితి నేతల భేటీ




2లో ▶

### దిగజారి బతకలేను..

### మళ్లీ త్యాగానికైనా సిద్ధం

### కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు



2లో ▶

### : కేసీఆర్‌ను హింసించడమే లక్ష్యంగా పాలన సాగుతోంది: హరీశ్‌రావు



2లో ▶

# ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నాం

### చేతల ప్రభుత్వమని చేసి చూపుతున్నాం
### ఐటీ, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలంగాణ ఐటీ–, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, మాటలతో కాకుండా పనుల చేసి తమది చేతల ప్రభుత్వమని చెబుతున్నామని అన్నారు. మేడ్చల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని ఐదు మండలాల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, కలెక్టర్ మనుచౌదరితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని చెప్పారు. 2 లో

# బిఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం పెద్ద ఉదాహరణ

### అన్ని విషయాలు అసెంబ్లీలో పెట్టి చర్చిస్తాం
### బుకాయింపు రాజకీయాలు చేస్తే ప్రజలు ఊరుకోరు
### మంత్రి పొంగులేటి ఘాటు హెచ్చరిక



కాళేశ్వరం ప్రాజెక్టుకు గత కేబినెట్ అనుమతులు ఉన్నాయనడం అవాస్తవం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అవినీతికి ఈ ప్రాజెక్ట్ పెద్ద ఉదాహరణ అని అన్నారు. బిఆర్ఎస్ నేతలు ఇంకెంతకాలం ప్రజలను మభ్య పెడతారని అన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఏం చేశారన్నది కమిషన్ నివేదికలో స్పష్టంగా ఉందని తెలియజేశారు. బిఆర్ఎస్ నేతలు కంగారుపడొద్దని అన్ని వివరాలు అసెంబ్లీ ముందు ఉంచుతామని చెప్పారు. కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ తర్వాత నిర్ణయం తీసుకుంటామని సూచించారు. కాళేశ్వరం పేరుతో కెసిఆర్ డబ్బు దోచుకున్నారని ముందే చెప్పామని అన్నారు. పిసి ఘోష్ నివేదికలో అన్నీ వివరంగా ఉన్నాయని, దోచుకున్న డబ్బుతో మళ్లీ బిఆర్ఎస్ నేతలు జనంలోకి వస్తారని పేర్కొన్నారు. డబ్బు తీసుకుని బిఆర్ఎస్ చెంపలు చెళ్లుమనిపించాలని పొంగులేటి స్పష్టం చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గత ప్రభుత్వం ఎంత అవినీతికి పాల్పడిందో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ద్వారా తెలిసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.

### తెలంగాణలో స్థానికత వ్యవహారంపై సుప్రీంలో ముగిసిన విచారణ..

### తీర్పు రిజర్వు



2లో ▶

హైదరాబాద్: తెలంగాణ స్థానికత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. పదో తరగతి తర్వాత రెండేళ్లు బయట ఉంటే స్థానికత వర్తించదన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు.

# సంపాదకీయం

## కాంగ్రెస్ డీఎన్ఏలోనే సామాజిక న్యాయం

స్వాతంత్ర్యానంతరం నెహ్రూ మొదలుకొని మన్మోహన్‌సింగ్ వరకూ అన్ని ప్రభుత్వాలూ ఏ మినహాయింపూ లేకుండా సామాజిక న్యాయసాధనకు పాటుబడ్డాయి. అట్టడుగువర్గాల ఆర్థికావకాశాల మెరుగుదలకు కృషిచేశాయి. ఈ రెండు సాధనాల ద్వారా నిజమైన జాతీయ ప్రగతికి దృఢమైన పునాదులు పడ్డాయి. సామాజిక న్యాయం సమకూర్చటం మొదలుకొని ఆర్థికశక్తిగా ఆవిర్భవించటం వరకూ సాగిన ఎదుగుదలలో ఉన్నది కాంగ్రెస్ వారసత్వమే. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఓబీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఖరారు చేయటం ఆ వారసత్వం కొనసాగింపే.సామాజిక న్యాయం! ఈ మాట ఇటీవల తరచుగా వినిపిస్తోంది. నిన్న మొన్న కళ్లు తెరిచిన పార్టీలు, కొందరు నాయకులు తామే దానికి ఆద్యులమని భ్రమపడి రకరకాల వ్యాఖ్యలు చేస్తున్నారు. స్వాతంత్ర్య సాధనకు పూర్వం నుంచీ సామాజిక న్యాయాన్ని తన డీఎన్ఏలో భాగం చేసుకున్న కాంగ్రెస్ పార్టీకి ఇది వింతగా అనిపిస్తున్నది. ఎందుకంటే ఆరంభం నుంచీ సామాజిక న్యాయవిస్తరణ, ఆర్థికావకాశాల మెరుగుదల అనే రెండు మూలస్తంభాలే మన దేశ ప్రగతి ప్రస్థానాన్ని నిర్వచిస్తున్నాయి. ఈ ప్రస్థానానికి కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాలే సంపూర్ణంగా దోహదపడ్డాయి. నిరుపేదలూ, అట్టడుగువర్గాల అభ్యున్నతి అనేది కేవలం నైతిక బాధ్యతగా కాక జాతీయ ప్రగతికి దోహదపడే నిజమైన సాధనాలుగా కాంగ్రెస్ విశ్వసించటమే ఇందుకు కారణం. కేంద్రంలో అయినా, రాష్ట్రాల్లోనైనా కాంగ్రెస్ ప్రభుత్వాలున్నప్పుడే సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధ్యమయ్యాయన్నది చరిత్ర చాటుతున్న సత్యం. దీనికి కొనసాగింపుగానే తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న దృఢ సంకల్పంతో ఉంది. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం దీనికి ఆమోదం తెలిపే దాకా కాంగ్రెస్ పార్టీ విశ్రమించదు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం, మా అధినేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టింది. దాని ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించింది. వెనకబడిన తరగతులకు రాజకీయాధికారం ఇచ్చే ఈ సంకల్పానికి బీజేపీ, బీఆర్ఎస్ మద్దతు పలకకపోతే బీసీల ద్రోహులుగా మిగిలిపోతారు.

ఒక్కసారి చరిత్రను తిరగేస్తే, భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలోని కాంగ్రెస్ రాజ్యాంగ సమానతకు పథనిర్దేశం చేసింది. రాజ్యాంగ ముసాయిదా రూపకల్పనకు నియమించిన రాజ్యాంగ నిర్ణాయక సభ సారథ్యాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు నెహ్రూ అప్పగించారు. పర్యవసానంగానే షెడ్యూల్ కులాలు, జాతులకు పార్లమెంటులోనూ, అసెంబ్లీల్లోనూ, ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ రిజర్వేషన్లు కల్పించే రాజ్యాంగం రూపుదిద్దుకుంది. ఈ రక్షణలు దశాబ్దాలు గడుస్తున్నా, భిన్న రాజకీయ పక్షాల ఏలుబడులొచ్చినా నిరాటంకంగా, అప్రతిహతంగా సాగుతున్నాయంటే అది కాంగ్రెస్ సమ్మిళిత భావనకూ, నిబద్ధతకూ చిహ్నం.అనంతర కాలంలో వచ్చిన కాంగ్రెస్ ప్రధానమంత్రులందరూ ఆ దృఢమైన పునాది ఆలంబనగా సామాజిక న్యాయసాధన దిశగా మరిన్ని చర్యలు తీసుకున్నారు. ఉపాధి కల్పన ద్వారా పేదరిక నిర్మూలన, గృహకల్పన, అట్టడుగు వర్గాలకు సామాజిక మద్దతు వంటి లక్ష్యాలతో ఇందిరాగాంధీ ఇరవై సూత్రాల కార్యక్రమం రూపొందించారు. అత్యధికులకు విద్య అందించాలన్న సంకల్పంతో రాజీవ్‌గాంధీ మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత పట్టుదలతో అమలుచేయటం, ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులే లక్ష్యంగా నేషనల్ ఫెలోషిప్‌ల ఏర్పాటు వంటివి అమలు చేశారు. ఈ చర్యలు డ్రాపౌట్‌లను తగ్గించి, అక్షరాస్యతను పెంచి, అవకాశాలను మరింత విస్తృతపరిచాయి.సామాజిక న్యాయ విప్లవం పీవీ నరసింహారావు ప్రభుత్వ హయాంలోనూ కొనసాగింది. ఓబీసీలకు విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న మండల్ కమిషన్ సిఫార్సులకు చట్టబద్ధత కల్పిస్తూ ఆయన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశ చరిత్రను కీలక మలుపు తిప్పింది. ఎందుకంటే, ఆ ఒక్క చర్యవల్ల ఓబీసీల ప్రాతినిధ్యం భిన్న రంగాల్లో అపారంగా పెరిగింది. పీవీ కేబినెట్‌లో డాక్టర్ మన్మోహన్‌సింగ్ ఆర్థికమంత్రిగా, అనంతరం ప్రధానిగా సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని కొనసాగించి కాంగ్రెస్ ప్రతిష్ఠను మరింత పెంచారు. అందరూ 'ఉపాధి హామీ పథకం'గా పిలిచే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం(నరేగా)ను 2005లో తీసుకొచ్చిన ఘనత ఆయన ప్రభుత్వానిదే. ప్రతిష్ఠాత్మకమైన ఈ చట్టం పల్లెసీమల్లోని అట్టడుగువర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కుటుంబాలకు ఏడాదికి వందరోజుల వేతనంతో కూడిన ఉపాధిని కల్పించింది.

ఉపాధి హామీ పథకం కింద సమకూరిన హక్కు పర్యవసానంగా దాదాపు 14.3 కోట్ల మంది లబ్ధిదారులున్నారు. అంటే గత మూడేళ్లలో ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికీ కనీసం ఒక్కసారైనా పని దొరికిందని అర్థం. నవంబర్ 2023 నాటికి ఈ పథకం 221 కోట్ల పనిదినాలను సృష్టించింది. అంతకు క్రితం సంవత్సరం ఇది 208 కోట్లు. నిధుల రీత్యా చూస్తే కేంద్రం కోవిడ్ కాలాన్ని కలుపుకొని 2022 నాటికి ఎనిమిదేళ్లలో రూ.5 లక్షల కోట్లు వ్యయం చేసింది. 2023%-%24 ఆర్థిక సంవత్సరంలో దీని కోసం రూ.60,000 కోట్లు కేటాయిస్తే, అది రూ.89,400 కోట్లకు పెరిగింది. అసలు వందరోజుల పని లక్ష్యాన్ని సంపూర్ణంగా సాధించాలంటే ఈ పథకానికి 1.1 లక్ష కోట్లు అవసరమవుతాయి. కాంగ్రెస్ పాలనలో ఈ పథక విస్తృతి అర్థవంతమైన పనికి, వేతనాలకు తోడ్పడి కోట్లాది కుటుంబాల్లో వెలుగులు నింపింది. ఉదాహరణకు దేశ జీడీపీ 1991 నాటి ఆర్థిక సంస్కరణల అనంతరం అది ఒక్కసారిగా ముందుకురికింది. 2000లలోనూ, అటు తర్వాత 6 నుంచి 8శాతం వార్షిక వృద్ధిరేటు నిలకడగా సాగింది. తలసరి ఆదాయం 1991%-% 2023మధ్య 360 శాతం పెరిగింది. మరోపక్క దారిద్ర్యం రేటు క్షీణిస్తూ కోట్లాది మందిని ప్రధాన ఆర్థిక స్రవంతిలోకి తీసుకురాగలిగింది. సామాజిక సమ్మిళితమూ, ఆర్థిక విస్తృతి చెట్టపట్టాలేసుకుని సాగాయి.

## తెలంగాణలో స్థానికత వ్యవహారంపై సుప్రీంలో ముగిసిన విచారణ..

మొదటి పేజీ తరువాయి

విద్యార్థుల పిటిషన్‌పై విచారించి.. తగిన నిబంధనలు రూపొందించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్థానికత అంటే ఏమిటి? ఎవరు దీని పరిధిలోకి వస్తారు? అందుకు ఉన్న పరిమితులపై మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. దీంతో హైకోర్టు తీర్పును విద్యార్థులు సుప్రీంలో సవాల్ చేశారు.

ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. రెండేళ్లు బయట ప్రాంతంలో చదువుకోవడానికి వెళితే తప్పేంటని విచారణ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. పదేళ్లు స్థానికంగా ఉండి.. రెండేళ్లు బయటకు వెళితే స్థానికత ఎలా కోల్పోతారని ప్రశ్నించారు. 2014లో నిబంధనలు తీసుకొచ్చారు.. అప్పుడు ఈ రెండు, నాలుగేళ్ల సమయం గురించి అందులో ప్రస్తావించారా అని ధర్మాసనం ప్రశ్నించింది. 2024లో తీసుకొచ్చిన నిబంధనను 2028కి వర్తింపజేస్తే సరిపోతుందని సీజేఐ ధర్మాసనం అభిప్రాయపడింది. స్థానికత నిబంధనల కారణంగా తెలంగాణ విద్యార్థుల హక్కులకు అన్యాయం జరగకూడదని వాదనల సందర్భంగా సీజేఐ అభిప్రాయం వ్యక్తం చేశారు.

"కోటా, దుబాయ్ లాంటి ప్రాంతాలకు చదువుకోవడానికి వెళ్లిన విద్యార్థులకు స్థానికత వర్తించదంటే ఎలా? ఒక విద్యార్థి తెలంగాణలో పుట్టి పెరిగి.. రెండేళ్లు బయట చదువుకున్నంత మాత్రాన కోటా వర్తించదంటే ఎలా? ప్రతి విద్యార్థి 371డి అధికరణం గురించి తెలుసుకోవాలన్నట్టుగా మీ వాదనలు ఉన్నాయి. నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు ఉంటే.. 8వ తరగతిలోనే రాజ్యాంగం గురించి తెలుసుకోవాలన్న విధంగా మీ వాదనలు ఉన్నాయి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పలు రాష్ట్రాల్లో స్థానికత వ్యవహారం పలు విధాలుగా ఉందన్న రాష్ట్ర ప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ.. అస్సాంలో 7 సంవత్సరాల నిబంధన ఉందని గుర్తు చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో పేద, మధ్యతరగతి వాళ్లకు జరుగుతున్న ఉపయోగాన్ని విస్తృత కోణం నుంచి చూడాలని, అందుకు తగిన విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. వాదనల అనంతరం తీర్పు రిజర్వు చేస్తున్నట్టు సీజేఐ జస్టిస్ గవాయ్ ధర్మాసనం తెలిపింది.

## సుందర ధరాలీలో బురద వరద విలయం..!

మొదటి పేజీ తరువాయి



**ఎక్కడుంది గ్రామం..?**

చార్‌ధామ్ యాత్రికులు ఎక్కువగా ఈ గ్రామాన్ని సందర్శిస్తుంటారు. యాపిల్స్‌కు ప్రసిద్ధిగాంచిన ఉత్తరాఖండ్‌లోని హర్సిల్ లోయ ఇక్కడకు కేవలం 6 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఇది ఉత్తరాఖండ్‌లో మారుమూల ఉన్న అత్యంత రమ్యమైన ప్రదేశాల్లో ఒకటి. దీని సమీపం నుంచే భాగీరథి నది ప్రవహిస్తోంది. రిషికేశ్ నుంచి బయల్దేరి చంబా, ఉత్తరకాశీ, హర్సిల్ మీదుగా ఇక్కడికి వెళ్లవచ్చు. సముద్రమట్టానికి దాదాపు 2,680 మీటర్ల ఎత్తున ఈ ప్రదేశం ఉంది. ఇక్కడి నుంచి గంగోత్రి ధామ్ కేవలం 20 కిలోమీటర్ల దూరం. గ్రామం మధ్య నుంచి జాతీయ రహదారి వెళుతుంది. చార్‌ధామ్ సహా ఇతర తీర్థయాత్రల సీజన్‌లో ధరాలీ (%ఙష్ట్రుతీఖశ్రీఱ%) గ్రామానికి సందర్శకులు భారీ సంఖ్యలో వస్తుంటారు. ఇక్కడ పెద్ద సంఖ్యలో లాడ్జిలు, అతిథి గృహాలున్నాయి. తక్కువ ధరలకే వసతి లభిస్తుండటంతో.. యాత్రికులు వీటి వైపు మొగ్గుచూపుతారు.

ఇక్కడి నుంచి 32 కిలోమీటర్ల దూరంలో నీలాంగ్ లోయ ఉంది. భారత్-టిబెట్ మధ్య వ్యాపారం జరిగే పాత మార్గం ఇక్కడి నుంచి వెళుతుంది. ఇక్కడ రాత్రిళ్లు బస చేయడానికి అనుమతి లేదు. ఈ ప్రదేశాలను వీక్షించాలన్నా అటవీశాఖ అనుమతి ఉండాలి. ఇక ధరాలీ సమీపంలోని హార్సిల్ లోయలో భారీ విస్తీర్ణంలో యాపిల్ తోటలున్నాయి. చార్‌ధామ్ యాత్రికులు గంగోత్రికి వెళ్లే సమయంలో ఇక్కడ ఉండేందుకు ఇష్టపడతారు. కేదార్ తాల్ ప్రదేశానికి ట్రెక్కింగ్‌కు వెళ్లేవారికి ఈ ప్రాంతం బేస్‌క్యాంప్‌గా ఉంటుంది.

**మెరుపు వరద ఇలా..**

ధరాలీ గ్రామం సమీపంలోని ఖీర్‌గఢ్ నదీ పరివాహక ప్రదేశంలో భారీ వర్షం కారణంగా నీరు నిలిచింది. ఇది ఒక్కసారిగా ధరాలీ మార్కెట్ ప్రదేశంపై విరుచుకుపడింది. ఆగస్టు 10వ తేదీ వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. తాజాగా చోటుచేసుకున్న మెరుపు వరదల్లో 20 నుంచి 25 హెూటళ్లు, హెూమ్‌స్టేలు కొట్టుకుపోయాయి.

అతి తక్కువ సమయంలో అత్యంత తీవ్రమైన వర్షపాతం నమోదు కావడాన్ని క్లౌడ్ బరస్ట్ అంటారు. ముఖ్యంగా గంటలోపు 20 నుంచి 30 కిలోమీటర్ల పరిధిలో 10 సెంటీమీటర్లకు పైగా వర్షం కురిస్తే దానిని క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటుంటారు. ఇక 5 సెంటీమీటర్ల కంటే తక్కువ ఉంటే వాటిని మినీ క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటాం. ఇటువంటి వర్షాలు సాధారణంగా పర్వతాలు, కొండ ప్రదేశాల్లో కురుస్తుంటాయి. ముఖ్యంగా హిమాలయాల్లో తరచూ వీటిని చూడొచ్చు.

**ఎలా జరగొచ్చు..**

రుతు పవనాలు దేశంలోకి ప్రవేశించినప్పుడు అరేబియా సముద్రం నుంచి తేమతో కూడిన గాలులు వీస్తాయి. ఇవి పర్వత ప్రాంతాల్లో అధిక తేమను కలిగి ఉంటాయి. అయితే, వర్షం పడే స్థితి ఏర్పడినప్పటికీ వేడి వాతావరణం వల్ల మేఘాలు ఘనీభవించడం కొనసాగుతూనే ఉంటుంది. ఇలా ఘనీభవన ప్రక్రియ పలుసార్లు కొనసాగడంతో మేఘాల సాంద్రత పెరిగి (బరువెక్కి) ఏదో ఒక సమయంలో ఒక్కసారిగా విస్ఫోటం చెందుతాయి. దీంతో తక్కువ పరిధిలో, తక్కువ సమయంలోనే కుంభవృష్టి కురిసి భారీ వరదలకు కారణమవుతుంది. భారీ ప్రాణ, ఆస్తి నష్టాలకు దారితీసే ఈ క్లౌడ్‌బరస్ట్‌లు గతంలోనూ చోటు చేసుకొన్నాయి. వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం, 1970 నుంచి 2016 వరకు 30క్లౌడ్ బరస్ట్‌లు సంభవించాయి.


## కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతో భారత రాష్ట్ర సమితి నేతల భేటీ

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) అధికారులతో భారత రాష్ట్ర సమితి ప్రతినిధి బృందం భేటీ అయింది. ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆధ్వర్యంలో నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికల సంస్కరణలపై ఇప్పటికే సమర్పించిన వివిధ అభ్యర్థనలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి సంబంధిత అంశాలపై ఈ భేటీలో భారత రాష్ట్ర సమితి నేతలు తమ అభిప్రాయాలను ఈసీఐకి తెలిపినట్లు సమాచారం. ఎన్నికల సంస్కరణలపై అన్ని రాజకీయ పార్టీల నుంచి ఈసీఐ అభిప్రాయాలను తీసుకుంటోంది. దీనిలో భాగంగా భారత రాష్ట్ర సమితి ప్రతినిధి బృందాన్ని ఆహ్వానించింది.

## దిగజారి బతకలేను..

మొదటి పేజీ తరువాయి



మునుగోడు: ఎల్బీనగర్ నుంచి పోటీ చేస్తే మంత్రి పదవి వచ్చేదని.. కానీ, నియోజకవర్గ ప్రజల కోసమే మునుగోడు నుంచి పోటీ చేసినట్లు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. తనకు పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని.. అందరిలా పైరవీలు చేస్తూ దోచుకునేవాడిని కాదని వ్యాఖ్యానించారు.

రాజగోపాల్‌రెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కావాలా?మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని కోరుకుంటానన్నారు."పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవులను అడ్డుపెట్టుకుని సంపాదించేవాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవిని అడగటం లేదు. మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవి ఇస్తారా? ఇవ్వరా? అనేది పార్టీ అధిష్ఠానం ఇష్టం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు, నా జూనియర్లకు కూడా ఇచ్చారు. ఎవరి కాళ్లో మొక్కి పదవి తెచ్చుకోవాలనుకుకోవట్లేదు. దిగజారి బతకడం నాకు తెలియదు. మళ్లీ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైనా మునుగోడు ప్రజల కోసం వెళ్తా. నా నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయను" అని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.

## బిఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం పెద్ద ఉదాహరణ

మొదటి పేజీ తరువాయి

ఇటీవల కాళేశ్వరం కమిషన్ తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన నేపథ్యంలో మంత్రి స్పందించారు. మంగళవారం ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో మంత్రి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ఇందిరమ్మ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడి కోసం అన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలానికి ఒక ఐటీఐ కళాశాల మంజూరు చేశామని, ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునికీకరణ చేస్తున్నామని వెల్లడించారు. మండల అభివృద్ధికి రూ.75 కోట్లు కేటాయించామన్నారు. పేదవాడి ఆకలి తీర్చే ఉద్దేశంతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేశామని.. పేద రైతుల కోసం భూభారతి తీసుకొచ్చామన్నారు. ఏదులాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ-, 1, 59, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు మంత్రి సైకిళ్లు పంపిణీ చేశారు. పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున మంగళవారం సైకిళ్లను పంపిణీ చేశారు. వచ్చే ఏడాది నుంచి స్కూల్ విద్యార్థులతో పాటు- జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా సైకిళ్లు ఇవ్వబోతున్నట్లు చెప్పారు.

## వాణిజ్య భాగస్వాముల ఎంపిక మా హక్కు:

మొదటి పేజీ తరువాయి

ఎందుకంటే సార్వభౌమ దేశాలు వాణిజ్య, ఆర్థిక సహకారం కోసం సొంతంగా తమ వాణిజ్య భాగస్వాములను ఎంచుకునే హక్కును కలిగి ఉంటాయని మేం విశ్వసిస్తున్నాం. అందుకు విరుద్ధంగా అమెరికా ఇలాంటి బెదిరింపులకు పాల్పడడం సరైన చర్య కాదు" అని దిమిత్రీ పెస్కోవ్ అన్నారు.

**చమురుపై నాడు మీ దేశ దౌత్యవేత్త మాటలు మర్చిపోయారా..?**

రష్యా యుద్ధంలో ఎంత మంది ఉక్రెయిన్ పౌరులు ప్రాణాలు కోల్పోతున్నా భారత్ పట్టించుకోవడం లేదని.. అందువల్ల ఆ దేశంపై గణనీయంగా సుంకాలు పెంచుతానని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయన మాటలపై ఇప్పటికే రష్యా స్పందిస్తూ.. అంతర్జాతీయ వేదికపై తన ఆధిపత్యం క్షీణించడాన్ని అమెరికా జీర్ణించుకోలేకపోతోందని పేర్కొంది. ఈ క్రమంలోనే తన స్థానాన్ని నిలబెట్టుకునేందుకు ఆధునిక వలసవాదాన్ని పాటిస్తోందని తనను అనుసరించేందుకు నిరాకరిస్తున్న దేశాలపై రాజకీయ, ఆర్థిక ఒత్తిళ్లు తీసుకొస్తోందని రష్యా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా ఆరోపించారు. గ్లోబల్ సౌత్‌లోని రష్యా భాగస్వాముల విషయంలో ట్రంప్ సుంకాల విధానంపై మాట్లాడుతూ.. సంబంధిత దేశాల సార్వభౌమాధికారంపై ప్రత్యక్ష ఆక్రమణగా, అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే ప్రయత్నంగా పేర్కొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నాం

మొదటి పేజీ తరువాయి

పేదవాడు ఆత్మగౌరవంతో బతికేలా రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందజేస్తున్నామన్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 40 వేల రేషన్ కార్డులు అందించామని.. మరో 60 వేల దరఖాస్తుల పరిశీలన పూర్తికాగానే అందజేస్తామన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో 'మీ సేవ' కేంద్రాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ- హామీలను నెరవేర్చడంలో సఫలీకృతమయ్యామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ-లు ఏర్పాటు- చేసి వారికి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు- తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వజ్రేష్ యాదవ్, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను హింసించడమే లక్ష్యంగా పాలన సాగుతోంది: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీశ్‌రావు తెలంగాణభవన్‌లో ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ జిల్లా కార్యాలయాల్లో కార్యకర్తలు చూసేలా ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్‌ను హింసించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని విమర్శించారు."మహారాష్ట్రతో చారిత్రక ఒప్పందం చేసుకుని కాళేశ్వరం నిర్మించాం. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు అయినా నిర్మించిందా..?. ధవళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కాటన్ మీద కూడా ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం కమిషన్ వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కేసీఆర్‌ను కూడా భవిష్యత్ తరాలు దేవుడిగా కొలుస్తాయి. కాళేశ్వరం కమిషన్ పేరుతో వండి వార్చిన నివేదికను బయటపెట్టారు. మొత్తం నివేదికను బయటపెట్టలేదు. వాస్తవాలు బయటపెట్టాలన్నదే మా ఉద్దేశం. సీఎం రేవంత్‌రెడ్డి పాలన గాలికి వదిలేసి రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతున్నారు. డబ్బులు దండుకునేందుకు కమీషన్లు, ప్రతిపక్షాల మీద కక్ష సాధింపు కోసం రాజకీయ కమీషన్లు. రాష్ట్ర మంతా కమీషన్లమయం చేశారు. కాంగ్రెస్, భాజపా కలిసి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నాయి. పోలవరం ప్రాజెక్టు మూడు సార్లు దెబ్బతిన్నా అక్కడకు ఎన్డీఏఎస్ఏ వెళ్లలేదు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని కాళేశ్వరం కమిషన్ నివేదిక బయటపెట్టారు.కేసీఆర్, హరీశ్ రావును కమిషన్ పిలవదు అని మొదట అన్నారు..ఆ తర్వాత రాత్రికి రాత్రే కమిషన్ గడువు పెంచారు. పూర్తి నివేదిక బయటపెట్టి అసెంబ్లీలో చర్చ పెడితే... చీల్చి చెండాడుతాం. నచ్చిన పేరాలు లీకులు... నచ్చని నాయకుల్ని బాధ్యులు చేసినట్లు ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం అనుమతులు ఇచ్చింది, నివేదిక నిజమైతే కేంద్ర ప్రభుత్వాన్ని, అధికారుల్ని తప్పుపట్టినట్లే. ఒక వైపే చూసి, ఒక వైపే విని, ఒక వైపే నిల్చుని ఇచ్చిన నివేదికలా కనిపిస్తోంది. నివేదిక ఒక ట్రాష్.. ఆధారాలు లేని ఆరోపణలు. ప్రాజెక్టుపై ఒక సీఎం సమీక్ష చేయడం ఆయన బాధ్యత.. రాజకీయ జోక్యం ఎలా అవుతుంది? చరిత్రలో ఇలాంటి కమిషన్లు చాలా వచ్చాయి.. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చే నివేదికలు న్యాయస్థానాలు, ప్రజా క్షేత్రంలో నిలబడవు. రైతుల ప్రయోజనాలు ఫణంగా పెట్టి కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. తుమ్మిడి హట్టిని కాంగ్రెస్ ఏ ప్రాతిపదికన చేపట్టింది?తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్లకు ఒప్పందం చేసుకొని ఉంటే రాజీనామా చేస్తానని ఉత్తమ్ కుమార్ రెడ్డికి కేసీఆర్ సవాల్ చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది? ఒక్క ఎకరాకు అయినా నీళ్లు ఇచ్చారా? రెండేళ్లలో దిల్లీకి కమిషన్లు మోశారు.. ప్రతిపక్షాలపై కేసులు, కమిషన్లు తప్ప ఏమీ చేయలేదు. వచ్చే మూడేళ్లు కూడా ఈ ప్రభుత్వం చేసేది ఇదే. కాళేశ్వరంను పడావు పెట్టి బనకచర్లకు నీరు పోవాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన. ముమ్మాటికీ తెలంగాణకు వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టు...ఈ విషయం రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. కాళేశ్వరం కూలిందని ఓ వైపు అంటారు..మరోవైపు మూసీకి గోదావరి జలాలు తీసుకొస్తామని ఎలా చెబుతారు" అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## మల్లాపూర్ తహశీల్దార్ కార్యాలయంను
# తనిఖీ చేసిన కలెక్టర్

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**



జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం గత నెల కిందట నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఆగస్టు 14 వరకు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. వారి వెంట మెట్‌పల్లి ఆర్డీఓ శ్రీనివాస్, మల్లాపూర్ తహశీల్దార్ పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుని ఎన్నిక

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**



జగిత్యాల జిల్లా కిషన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా మల్లాపూర్ మండలం రాఘవపేట గాజుల గంగాధర్ ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శివ ప్రసాద్, తోట లక్ష్మారెడ్డి, మదం గంగాధర్, ఎదులపురం రమేష్, కాంగ్రెస్ గంగారెడ్డి, సిరిపురం రవీందర్, మట్ల సోమయ్య, ఎర్రభూమయ్య, ఒడ్డె నర్సారెడ్డి, గొట్టి పాడతా రమేష్, రామలక్ష్మిణు, శుద్దపల్లి నడిపి మల్లయ్య పాల్గొన్నారు.

# మెట్ పల్లిలో బాలుడిపై కుక్క దాడి

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**





మెట్ పల్లి పట్టణంలో నిన్న మంగళవారం జెట్టి మాన్విక్ అనే బాలుడి పై వీధి కుక్కలు దాడి చేశాయి. దీంతో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం బాలుడిని ఆస్పత్రికి తరలించారు. మటన్ దుకాణాల వద్ద, చికెన్ సెంటర్ల, హెూటల్స్ లో మిగిలిపోయిన మాసాహార వ్యర్థాలకు అలవాటు పడిన కుక్కలు ఇలా కాటు వేస్తున్న వార్తలు ఈ మధ్య తరచుగా వినబడుతున్నాయి. అదుపులేని ఈ వీధి కుక్కలను అవసరమైతే వధించాలని ప్రజలు కోరుకుంటున్నారు. మెటుపల్లి మున్సిపల్ అధికారులు ఈ పిచ్చి కుక్కలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పజెప్పిన పోలీసులు

**– పోలీసులు యూనిఫాం లో ఉన్న మానవతావాదులు**



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ జిల్లా పోచారం పీఎస్ పరిధి అన్నోజిగూడలో మంగళవారం ఓ అయిదేళ్ల బాలుడు తప్పిపోయి ఏడుస్తుండగా పోచారం పోలీసులు అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు. జీడిమెట్ల సూరారాం కు చెందిన శ్రావణి తన కొడుకు చరణ్ ను అన్నోజిగూడలోని తన తల్లి వద్ద వదిలివెళ్లిపోయింది. కాగా గవర్నమెంట్ స్కూల్ కు వెళ్లిన చరణ్ తప్పిపోయి అన్నోజిగూడ అయ్యప్ప గుడి వద్దకు చేరుకోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. బాలుని తల్లిదండ్రుల ఆచూకీ కనుక్కొని వారికి అప్పగించినట్లు పోచారం సీఐ రాజు వర్మ తెలిపారు.

# అవినీతికి పాల్పడుతున్న అధికారులను కఠినంగా శిక్షించాలి



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
అవినీతి దోపిడీ పెరిగిపోతున్న నేపథ్యంలో అధికారులను శాశ్వతంగా సస్పెండ్ చేసి, వారి ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఎన్‌బిఎంఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ డిమాండ్ చేశారు. మంగళవారం కీసరలో ఆయన మాట్లాడుతూ లంచం డిమాండ్ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుని ప్రజలు ACB టోల్ ఫ్రీ 1064కి ఫిర్యాదు చేయాలని కోరారు.

# మేడ్చల్‌లో సిలిండర్ పేలి ఒకరు మృతి

**– ప్రమాద ఘటనపై దర్యాప్తు చేస్తున్నాం: ఏసీపీ**

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
హైదరాబాద్




మేడ్చల్‌లోని ఓ ఇంట్లో వంటగ్యాస్ సిలిండర్ పేలి భయానక ఘటన చోటుచేసుకుంది. పేలుడు తీవ్రతకు భవనం పూర్తిగా కూలిపోయింది. శకలాలు రోడ్డుపై నడుస్తున్న యువకుడిపై పడటంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఇంట్లో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. నిన్న రాత్రి జరిగిన ఈ ఘటన సీసీటీవీ ఫుటేజీలో నమోదైంది. పేలుడు శబ్దానికి పరిసరాలు వణికిపోయాయి.

**– మేడ్చల్ మార్కెట్‌లో జరిగిన ఈ గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్నదని ఏసీపీ శంకర్ రెడ్డి తెలిపారు**

ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుడి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. సుమారు 50 ఏళ్ల ప్రాచీన భవనంలో ఈ ప్రమాదం సంభవించింది. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. దర్యాప్తు అనంతరం మరిన్ని వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

# స్మార్ట్ కార్డ్ తరహాలో రేషన్ కార్డు
## 25 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**– రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే యోచన**

రాష్ట్రంలో మరింత కొత్తగా.. వినూత్నంగా రేషన్ కార్డ్స్ అందిస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రేషన్ సరుకులను ఆగస్టు 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేస్తామని విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నారు.
ఏటీ-ఎం కార్డు సైజులో నూతన రేషన్ కార్డులు ఉండబోతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కొన్ని మ్యాపింగ్ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తున్నట్లు- పేర్కొన్నారు. రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే నిర్ణయం తీసుకున్నట్లు- చెప్పారు. నాలుగు కోట్ల మందికి రేషన్ సరుకులు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గ్యాస్ రాయితీ విషయంలో కూడా డిజిటల్ వారెంట్ కూపన్ను అందిస్తున్నట్లు- తెలిపారు. మూడు రోజులు ఉత్తరాంధ్రలో పర్యటించినట్లు- మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు- చెప్పారు. నెలలో 15 రోజుల పాటు- రేషన్ సరుకులు అందజేస్తామని పేర్కొన్నారు. 65 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీ వరకు ఇంటివద్దకే సరకులు అందిస్తామని వివరించారు. ఎండీయూ వాహనాలు తొలగింపు విషయంలో సుమారు రూ.200 కోట్లు నష్టం జరిగిన ముందుకు వెళ్ళామని నాందెడ్ల మనోహర్ చెప్పుకొచ్చారు. దీపం పథకం ద్వారా ఫేజ్-1లో కోటి మందికి, ఫేజ్ 2లో 95 లక్షల మందికి సబ్సిడీ అందించినట్లు- తెలిపారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నట్లు- తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై ఇప్పటికే ఆయా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశాని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై నిఘా పెట్టినట్లు-, చట్టంలో మార్పులు కూడా తీసుకొచ్చినట్లు- ఆయన వివరించారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో తప్పు ఎవరు చేసినా కఠిన చర్యలు ఉంటాయని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు.

# మూగజీవాలకు ప్రభుత్వ పశువైద్య సేవలు సమర్థంగా, అందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.

**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**
మెదక్ జిల్లా కేంద్రంలో, శంకరంపేట మండల కేంద్రంలో పశు వైద్యశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రం, శంకరంపేట మండలం లోని పశు వైద్య శాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కార్యాలయ పనితీరును, పశువైద్యుల హాజరు, ఔషధాల నిల్వలు, రోగ నిర్ధారణ పరికరాల వినియోగం, రికార్డ్ నిర్వహణ, పశువులకు వ్యాక్సినేషన్ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పశువైద్య సేవలు సమర్థంగా, సమయానికి అందుబాటులో ఉండాలని రైతులుపశు పాలకు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు



అందించాలని ఆన్నారు ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పశువులకు ఎలా వైద్యం చేస్తున్నారో ప్రత్యక్షంగా పరిశీలించి, మండల పశు సంపద వివరాలు , మందుల నిల్వలు అడిగి తెలుసుకున్నారు. మూగజీవాలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని పశు వైద్య ఆసుపత్రి సిబ్బంది



సమయపాలనతో విధులకు హాజరవుతూ సేవలు విస్తృతపరచాలన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, పశుసంవర్ధక శాఖ ఏడి వెంకటయ్య, పశువైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భీమా చేసుకొని కుటుంబాలకు బాసటగా నిలవండి..
## – మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట :ఆగస్టు 05**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వీధి వ్యాపారులు విధిగా ప్రమాద భీమా చేసుకొని మీ కుటుంబాలకు బాసటగా నిలవాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలో వీధి వ్యాపారులకు ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మహమ్మద్ అయాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వీధి వ్యాపారులు ఆర్థిక ఎదగాలని, వారి కష్టమే వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెల్తుందన్నారు. ఇప్పటి వరకు విధి వ్యాపారులు 10వేలు, 20వేలు, 50 వేలు లోన్ తీసుకుని చెల్లిస్తున్నారు. అదే మాదిరిగా సి ఐ



జి(కామన్ ఇన్ ట్రేస్ట్ గ్రూప్) లుగా 5 నుండి 20 మంది గా ఏర్పడి, ఒకే వృత్తి వారిని గుర్తించి వారికి 5లక్షల వరకు లోన్ ఇప్పియవచ్చు అని ఆయన వారికి వివరించారు. వీధి వ్యాపారులకు అందరికి ఐడి కార్డులు ఉండాలని, ఐడి కార్డు లేని వారు తీసుకోవాలని వారు సూచించారు. ఐడి కార్డు ఉన్న



ప్రతి ఒక్కరు భీమా తప్పని సరిగా చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈ ఈ శ్రీకాంత్, సిబ్బంది ,సీ ఎల్ అర్పిలు జ్యోతి, మంజుల లతో పాటు వీధి వ్యాపారులు సలీం, శ్రీను, రాములు, భద్రయ్య, సునీల్ శెట్టి, రమాదేవి, సరోజనలతో పలువురు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తుల పరిశీలన వేగవంతం..




**– రైతు సమస్యలు తీర్చడమే లక్ష్యంగా.పరిశీలన చేస్తున్న తహసీల్దార్ వెంకట్ రెడ్డి**
**– భూభారతి దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేసినట్లు తహసిల్దార్ వెంకట్ రెడ్డి తెలిపారు.**

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఆగస్టు 5**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలోని కార్యాలయంలో తహసిల్దార్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి 2025 చట్టం ప్రకారం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి కార్యక్రమాన్ని నిర్వహించగా మండలంలోని రైతుల పలు సమస్యల



కోసం మూడు వేలకు పైగా దరఖాస్తు చేసుకోగా మూడు వేలకు పైగా దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ఇందులో సాదా బైనమా కోసం ఎనిమిది వందల అప్లికేషన్ రాగా పేరు మార్పిడి కోసం కొన్ని రాగ మొత్తం అప్లికేషన్లను భూ భారతి దరఖాస్తుల ను వేగవంతం జరుగుతుందని ఆదివారము కూడా సెలవు రోజులలో కూడా ప్రతి ఒక్క సిబ్బంది పనిచేయడం జరుగుతుందని రైతుల సమస్యలు వెంటనే తీర్చాలనే ఉద్దేశంతో భూభారతి దరఖాస్తులను వేగవంతం చేస్తున్నామన్నారు .
తెలంగాణలోని ప్రజా ప్రభుత్వము రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం, ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అమలు చేస్తున్నట్టు





తెలిపారు. మండల పరిధిలో గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిర్వహించినట్టు తహసీల్దార్ వెంకట్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ గడ్డం శంకర్ .సత్యనారాయణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం ఆగస్ట్ 6 2025

# గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం...

- కాంగ్రెస్ ప్రభుత్వంతో తెలంగాణలో మార్పు రాలే.. బతుకులు మారలే.
- బిజెపి నేతలు నరహరి లక్ష్మారెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర...

**కరపత్రం ప్రతినిధి తిమ్మాపూర్ ఆగస్టు 5**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని , గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యమని బిజెపి తిమ్మాపూర్ మండల ఇన్చార్జ్ నరహరి లక్ష్మారెడ్డి , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, జడ్పిటిసి ఎన్నికల కన్వీనర్ బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి, రేణిగుంట గ్రామంలో హర్ ఘర్ బిజెపి (ఇంటింటికి బిజెపి ) ప్రోగ్రామ్ శక్తి కేంద్ర ఇన్చార్జి గడ్డం అరుణ్ ఆధ్వర్యంలో జరిగింది. ఇట్టి ప్రోగ్రాంకు ముఖ్య అతిథులుగా



హాజరైన నరహరి లక్ష్మారెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర లు ఇంటింటికి పంపిణీ చేసే బిజెపి కరపత్రాన్ని ఆవిష్కరించి కొత్తపల్లి, రేణిగుంట లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం 11 ఏ ళ్లలో గ్రామాల ముఖచిత్రాన్ని మార్చిందన్నారు. గ్రామీణ రహదారులు, మురికి కాలువలు, స్మశాన వాటికలు, వీధి దీపాలు ,



ఇళ్లకు మంచినీటి సరఫరా,, మరుగుదొడ్ల నిర్మాణం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల జీవనోపాధి మెరుగుపరచడం కోసం మోడీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఉచిత బియ్యాన్ని పంపిణీ చేసి అందరి ఆకలి తీరుస్తుంది బిజెపి యే అన్నారు. అన్నదాతకు అండగా మోడీ ప్రభుత్వం నిలిచిందని, అన్నదాతపై ఎరువుల భారం తీరుస్తూ సబ్సిడీలను అందిస్తుందని, పండించిన ప్రతి గింజనుకుంటూ, గిట్టుబాటు ధర కల్పించిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అలాగే కట్టెల పొయ్యి నుండి మహిళలకు విముక్తి కల్పిస్తూ ఉజ్వల యోజనతో గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేస్తుంది మోడీ ప్రభుత్వమేనన్నారు. ముఖ్యంగా యువత భవిత కోసం బిజెపి బాటలు వేసిందని తెలిపారు. మోడీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ప్రధానంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు పేరుతో తెలంగాణ ప్రజలను దారుణంగా కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. తెలంగాణలో 10 ఏళ్ల బిఆర్ఎస్ అరాచక పాలనకు కొనసాగింపుగా కాంగ్రెస్ పాలన ఉందని ఘాటుగా విమర్శించారు. నెరవేర్చని హామీలు, గ్యారంటీలు, అవినీతి విధానాలు, అసమర్థ పాలన, అస్తవ్యస్త ఆర్థిక విధానాలు, పేదలు , అన్నగారిన వర్గాల పట్ల కాంగ్రెస్ సర్కార్ పాలనలో కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టుముక్కల తిరుపతి రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు గడ్డం అరుణ్, ఓ బి సి మోర్చా అధ్యక్షులు దురిశెట్టి రమేష్, ఉపాధ్యక్షులు తమ్మనవేని రాజుయాదవ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు కొయ్యడ.శ్రీనివాస్, మండల కార్యదర్శి పడాల శ్రీనివాస్ అన్నాడి రమణారెడ్డి బూత్ అధ్యక్షులు సుద్దాల సతీష్, కాల్వ శ్రీనివాస్, జంగా సునీల్ రెడ్డి మరియు కుంభం శ్రీనివాస్,గడ్డం లక్ష్మణ్, పిట్టల మహేష్, తదితరులు పాల్గొన్నారు

## మీనాక్షినటరాజన్ ని కలిసిన దేవస్థాన చైర్మెన్ ఇంగిలే రామారావు



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఆగస్టు 5**

ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని మర్యాదపూర్వకంగా కలసిన ఇల్లంతకుంట మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు హలో బీసీ చలో డిల్లీ కార్యక్రమంలో భాగంగా చర్లపల్లి నుండి ఢిల్లీ కి ప్రత్యేక రైల్లో వెళు న్న సందర్భంగా మార్గమధ్యంలో రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ ని కలసి కాంగ్రెస్ పార్టీ సంస్థ గత విషయాలు చర్చించడం జరిగింది.రాబోవు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలను గుర్తించి వారు పార్టీ కి చేసిన సేవ కు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరగా

దానికి ఆమె సానుకూలంగా స్పందించి సమీకరణాలు చూసి రాబోయే రోజులలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తను సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# ఈటెల రాజేందర్ పైన దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఆగస్టు 5**

జమ్మికుంట మాజీ జడ్పిటిసి కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్. శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ, గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయడం జరిగిందని గుర్తు చేశారు. కాళేశ్వరం నిర్మాణం పనుల్లో నాణ్యత లోపించిందని కాంగ్రెస్ ప్రభుత్వం పి.సి.గోష్ కమిషన్ నిర్ణయించడం జరిగిందని వారు గుర్తు చేశారు. కమిషన్ చైర్మన్ ఇచ్చిన సమాచారాన్ని దాస్తూ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం,కాంగ్రెస్ నాయకులు కావాలని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయని వారి సందర్భంగా హెద్దేవా చేయడం చేశారు.ఈ కమిషన్ ఈటల రాజేందర్ కి ఎలాంటి సంబంధం లేదని చెప్పినప్పటికీ కూడా కాంగ్రెస్ నాయకులు ఈటల రాజేందర్ పైన బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వాటిని తెలంగాణ ప్రజలు చూస్తున్నారని వారు గుర్తు




చేశారు. 21 జూన్ 2019 సంవత్సరంలో కాళేశ్వరం ఫైనాన్స్ కార్పొరేషన్ నియామకం చేయడం జరిగింది. కాళేశ్వరం ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి, నిధులను కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం ఖర్చు చేశారని వారి సందర్భంగా గుర్తు చేశారు. ఫైనాన్స్ కార్పొరేషన్ నియామకం చేపట్టే సందర్భంగా ఈటల రాజేందర్ ఆర్థిక శాఖ మంత్రిగా 6 సెప్టెంబర్ 2018 సంవత్సరం వరకు మాత్రమే ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహించారని, అనంతరం వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారని వారు గుర్తు చేశారు. కాలేశ్వరం ఆర్థిక శాఖకు సంబంధం లేదని, కమిషన్ చైర్మన్ పి సి గోష్ తెలిపినప్పటికీ కూడా కాంగ్రెస్ నాయకులు కావాలని ఈటెల రాజేందర్ ను బదనాం చేస్తున్నారని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ నాయకుడిగా ఈటెల రాజేందర్ ఎదుగుదల ఓర్వలేక కొంతమంది రాజకీయ నాయకులు ఈటల రాజేందర్ పైన కావాలని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని వారు గుర్తు చేశారు. ఈటల రాజేందర్ ఎలాంటివారో తెలంగాణ ప్రజల అందరికీ తెలుసని వారి సందర్భంగా గుర్తు చేశారు. అతని పైన అబండాలు వేసేటప్పుడు ఆలోచించుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుందని మరొకసారి గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిజం తెలుసుకొని మాట్లాడవలసిన ఆవశ్యకం ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోయిని నారాయణ, అల్లం విజయ్, అమర్, పున్నం చందర్, పాల్గొన్నారు.

# భూ బాధితుని ఆవేదన

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి



కరీంనగర్ బొమ్మకల్ గ్రామంలో సర్వేనెంబర్ 838/ఏ లో కొద్ది సంవత్సరాల నుండి కుటుంబ పరంగా భూ సమస్యతో పోరాటం చేస్తున్న వ్యక్తి సమస్య పరిష్కారం కోసం మీడియా ముందు రావడం జరిగింది . బాధితుడు బొమ్మకల్ గ్రామంలో నివాసం ఉంటున్న నేరేళ్ల సంపత్ మాట్లాడుతూ తరతరాల నుండి వస్తున్నటువంటి ఆస్తి తగాదాలలో కుటుంబ పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని అదేవిధంగా తండ్రి ఆస్తి అయిన నేను అన్నదమ్ములతో చర్చించి భూమి కొనుక్కోవడం జరిగిందనీ సర్వేనెంబర్ 838/ఏ గల భూమిలో అన్నదమ్ముల ఒప్పందం ప్రకారం మూడు గుంటల భూమి తీసుకొని పెద్దల సమక్షంలో 2002 సంవత్సరంలో తీర్మానం చేసుకొని, గ్రామపంచాయతీలో కూడా ఇంటి నెంబరు మార్పిడి కూడా చేపించుకోవడం జరిగింది.మా ఇంటి పక్కన ఉన్న వ్యక్తి 9 గుంటల భూమి యజమాని ఏడు ప్లాట్లు లేఔట్ చేసుకొని అమ్ముకోవడం జరిగింది. కాని వాళ్లకు రోడ్డు లేదు కానీ దౌర్జన్యంగా నా భూమి నుండి 12 ఫీట్ల రోడ్డు తీసుకోవడం జరిగింది. అదే విషయాన్ని ప్రశ్నిస్తే బెదిరింపులకు, భౌతిక దాడులకు పాల్పడడం జరుగుతుందని ,అదేవిధంగా ఒక వ్యక్తి నేను ఇల్లు నిర్మాణం చేసుకున్న దాని నుండి నాకు తెలియకుండానే కరెంటు మీటర్ నుండి కనెక్షన్ తీసుకొని వాడుకుంటున్నాడనీ, నేను అడుగుతే ఏం చేసుకుంటావో చేసుకోపో అనీ, ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ దాడికి పాల్పడుతున్నాడు. అదేవిధంగా పక్కన నుండి రోడ్డు తీసుకున్న వ్యక్తులపై కోర్టులో కేసు వేయడం జరిగింది. నన్ను చాలా రకాలుగా ఇబ్బంది పెడుతున్నారని తెలిపాడు. నాకు, నా భార్య పిల్లలకు ప్రాణభయం ఉందనీ మీడియా ముందు బాధితుడు రోధిస్తూ తెలిపాడు.

## మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

**కరపత్రం ప్రతినిధి విజయవాడ,ఆగస్ట్5**

లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై మంగళవారం వాదనలు ముగిశాయి. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. ఈ నెల 12వ తేదీ బెయిల్ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేయనుంది. అయితే లిక్కర్ స్కామ్ కేసులో ఏ4గా మిథున్ రెడ్డి ఉన్న సంగతి తెలిసిందే. ఇదే కేసులో అరెస్టయిన ఆయన.. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ మద్యం స్కామ్‌కు సంబంధించి ముగ్గురు వ్యక్తులు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఎక్కడా మిథున్ రెడ్డి పాత్ర ఉందని చెప్పలేదంటూ ఆయన తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. అలాగే మిథున్ రెడ్డిని సిట్ కస్టడీకి ఇప్పటి వరకు కోరలేదని వారు తెలిపారు. లిక్కర్ స్కామ్ జరగలేదని.. ఈ కేసులో అసలు మిథున్ రెడ్డి పాత్ర లేదని ఏసీబీ కోర్టుకు వారు స్పష్టం చేశారు. దాంతో మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు.

# దోమలపై సమరం,పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి కలెక్టర్ ఫాగింగ్ నిర్వహించాలి

**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**

డ్రైనేజీలు క్లీనింగ్ చేయాలి, ట్యాంకులు శుభ్రపరచాలి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందాలి.నీరు నిల్వ ఉండకూడదు, దోమలు పుట్టకుండా - కుట్టకుండా ప్రణాళిక బద్ధమైన చర్యలు.మెదక్ మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించిన కలెక్టర్.జిల్లాలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం 04 రోజులు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు మొదటి రోజులో భాగంగా కలెక్టర్. మెదక్ జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా వివిధ వార్డులను సందర్శిస్తూ పాత టైర్లు, గోళాలు, నీరు నిల్వ ఉండు వాటిని పరిశీలించి దగ్గరుండి పారబోయించారు. నిల్వ ఉండు ప్రదేశాల్లో దోమలు గుడ్లు పెట్టి లార్వాలను ఉత్పత్తి చేసి దోమల సంతతిని పెంపొందించుకొని క్యూలెక్స్, ఎనా పిల్స్, దోమల రూపంలో మలేరియా, డెంగ్యూ విష జ్వరాలతో పాటు ప్రజలకు అంటూ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని దోమల నిర్మూలన





లక్ష్యంగా పనిచేయాలన్నారు. మున్సిపాలిటీలు,జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో తప్పనిసరిగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించవలెను. అని ఇందులో భాగంగా డ్రైడే యాక్టివిటీస్ నిర్వహించవలెనని తెలిపారు తెలిపారు. గ్రామపంచాయతీలోని పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ,ఏఎన్ఎంలు, ఎస్ ఎస్ జి మెంబర్లు మరియు మల్టీపర్పస్ వర్కర్లు ఒక టీం గా ఏర్పడి ప్రతి ఇంటి ఇంటిని సందర్శించి ఆ ఇంటిలోని పరిసరాల్లో గల నీటి తొట్లు ,పాత టైర్లు కొబ్బరి బోండాలు పూలకుండీలు ,ప్లాస్టిక్ బకెట్లు మొదలైన వాటిని పరిశీలించవలెనని చెప్పారు. అట్టి నిల్వ ఉన్న నీళ్లలో దోమల లార్వా లేకుండా నీళ్లను తొలగించవలెను. అన్నారు పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించవలెను. చెప్పారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా గ్రామాలను సందర్శించి లార్వా లేకుండా అన్ని ఇండ్లు ఉండే విధంగా చూడాలన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా చూడవలెను అదేవిధంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థులు సబ్బుతో చేతులు కడుక్కునే విధంగా అవగాహన కల్పించవలెను. అన్నారు.

**ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు**

# తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, ఐటీఐ హబ్ లు ఏర్పాటు చేయాలి

- కేంద్ర మంత్రి జయంత్ చౌదరిని కోరిన మంత్రి వివేక్, ఎంపీ వంశీ

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఆగస్టు 05:**

తెలంగాణ కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంగళవారం నేడు న్యూఢిల్లీలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరిని కలిసి రాష్ట్రానికి అవసరమైన శిక్షణ, ఉపాధి అవకాశాలపై విజ్ఞప్తి



చేశారు. తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాల్లో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, అలాగే మూడు కొత్త ఐటీఐ హబ్‌ల ఏర్పాటుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. యువతకి శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలు పెంచేలా శిక్షణా వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని మంత్రి వివేక్ వివరించారు. ఈ అభ్యర్థనపై కేంద్ర మంత్రి జయంత్ చౌదరి సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన సహకారం అందిస్తామన్నారు.